www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 31, అక్టోబర్ 2025
పేజీలు 4



# ఆదరించండి అండగా ఉంటాం

- ఇంటింటి ప్రచారంలో నవీన్ యాదవ్ సతీమణి వర్షా యాదవ్

జూబ్లీహిల్స్, (నేటి ఫోకస్ న్యూస్)–అక్టోబర్ 30:

జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ సతీమణి వర్షా యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వర్షా యాదవ్ మాట్లాడుతూ గడచిన పది ఏళ్లుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా వెనుకబడిపోయిందని, ఈసారి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి అభివృద్ధి పథంలో నడిపించాలని జూబ్లీహిల్స్ ప్రజలను మిగతా 2లో..





# గడపగడపకూ బీఆర్ఎస్

## అడుగడుగునా బ్రహ్మరథం.. ఆప్యాయతల అనురాగం..

జూబ్లీహిల్స్/హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–అక్టోబర్ 30:

జూబ్లీహిల్స్ నియోజకవర్గ గడ్డపై బిఆర్ఎస్ జెండా రేపరేపలాడే విధంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత షేక్ పేట్ డివిజన్‌లోని హరిజన బస్తి, దత్తాత్రేయ నగర్, శివాజీ నగర్‌లలో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, కరీంనగర్ మాజీ జెడ్పి చైర్ పర్సన్ మిగతా 2లో..



# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ప్రచార జోరు..

- నవీన్ యాదవ్ గెలుపు కోసం మంత్రులతో కలిసి ప్రచారంలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి



జూబ్లీహిల్స్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)–అక్టోబర్ 30:

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వేడి పెరిగింది. పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఇతర ఎమ్మెల్యేలతో కలిసి మిగతా 2లో..

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

- కాంగ్రెస్‌కి జనాలు అడుగడుగున బ్రహ్మరథం
- మంత్రులతో కలిసి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చలపతిరావు

2






# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ప్రచార జోరు

(మొదటి పేజీ తరువాయి)

సికింద్రాబాద్ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతోందనీ. అభివృద్ధి, సంక్షేమం, సమానత్వం ఇవే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలు. ఈ అభివృద్ధి యాత్ర కొనసాగాలంటే ప్రతి ఓటరు నవీన్ యాదవ్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. “నవీన్ యాదవ్ యువ నాయకుడు. ప్రజల మనసు అర్థం చేసుకున్న నాయకుడు. ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి. కాంగ్రెస్ పట్ల ప్రజల విశ్వాసం పెరుగుతోందని. ఆ విశ్వాసాన్ని ఓటు రూపంలో వ్యక్తం చేస్తే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఖచ్చితంగా ఎగురుతుందఅన్నారు. బోరబండ ప్రాంతంలోని ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మంచి పరిపాలన అందిస్తోంది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయ్యాక ప్రతి కుటుంబం మార్పు చూసింది. ఈ అభివృద్ధి కొనసాగాలంటే జూబ్లీహిల్స్ ప్రజలందరూ కాంగ్రెస్ అభ్యర్థిని నవీన్ యాదవ్ ని గెలిపించాలి. మన పార్టీ సామాన్యుడి పక్షం, ప్రతి వర్గానికి హక్కులు, అవకాశాలు ఇవ్వడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ప్రజల విశ్వాసం కాంగ్రెస్‌పైనే ఉంది. అభ్యర్థి నవీన్ యాదవ్ యువ, చురుకైన నాయకుడు. ఆయన్ని గెలిపిస్తే జూబ్లీహిల్స్ అభివృద్ధి కొత్త దశలోకి వెళ్తుంది అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్నీ నెరవేరుతున్నాయి. ప్రజలతో కలసి పనిచేసే నాయకత్వం కాంగ్రెస్ పార్టీదే. ఈసారి ప్రజల తీర్పు కూడా కాంగ్రెస్‌కే వస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ సభ్యులు, మైనారిటీ నాయకులు పాల్గొని నినాదాలతో ప్రాంతం మొత్తం మార్మోగించారు.






# గడపగడపకు బీఆర్ఎస్..

(మొదటి పేజీ తరువాయి)

తుల ఉమా, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అహ్మద్ సతీమణి అయేష లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాలనీవాసులు ఆప్యాయంగా అక్కున చేర్చుకుని అండగా ఉంటామని, భారీ మెజార్టీయే లక్ష్యంగా ముందుకు సాగుతామని హామీ అందించారు. గెలుపు ఎప్పుడో ఖాయం అయిందని, భారీ మెజార్టీయే లక్ష్యంగా ముందుకు సాగాలని తమ దీవెనలు ఎప్పుడూ ఉంటాయని భరోసానందించారు.









# ఆదరించండి అండగా ఉంటాం..

(మొదటి పేజీ తరువాయి)

వారు కోరారు. ప్రతి ఇంటి ప్రజలు చేతి గుర్తు మీద ఓటు వేసి నవీన్ యాదవ ను గెలిపించాలని వర్షా యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.











# కాంగ్రెస్ గెలుపు ఖాయం

జూబ్లీహిల్స్/హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–అక్టోబర్ 30: జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలపతిరావు ఫోకస్ టీవీ తో మాట్లాడుతూ మా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చలపతిరావు ధీమా వ్యక్తం చేశారు రోజురోజుకీ జనాధారణ పెరుగుతుందని, 50% నుండి 70% కి నవీన్ యాదవ్ ఆదరణ పెరిగింది అన్నారు. గురువారం సాయంత్రం మంత్రులతో కలిసి రాష్ట్ర నాయకులు చలపతిరావు నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచార నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవీన్ యాదవ్ గెలుపు కోసం మా కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు నిరంతరం కష్టపడుతున్నారని అన్నారు. ఈరోజు ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ మైనార్టీ నగర్లో నవీన్ యాదవుకు జనాలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు, పూల వర్షం కురిపిస్తూ... మా ఓటు నవీన్ యాదవ్ కి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు అంటున్నారు చలపతిరావు అన్నారు.






# అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలి

**-1000 కోట్లు తెచ్చి అభివృద్ధి ఎక్కడ చేశారో చూపండి.**

**-మెయింటెనెన్స్ పనులు చేస్తూ రోడ్ల వెడల్పు అంటే ఎలా.?**

**-దమ్ముంటే ఇండ్లు తొలగించి రోడ్ల వెడల్పు చేపట్టండి.**

**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్.**





వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వనపర్తిలో చేపట్టిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ లు డిమాండ్ చేశారు. గురువారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రతిసారి గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తమ ప్రభుత్వం లోనే ఎక్కడా లేని విధంగా అభివృద్ధి పనులు చేపట్టామని, 1000 కోట్లు నిధులు తెచ్చామని ఊకదంపుడు మాటలు చెప్పడం కంటే చేసి చూపించాలని సవాలు విసిరారు. మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే నిధులు తెచ్చి అభివృద్ధి చేశామని కాంగ్రెస్ నాయకులు చెబుతుంటే ఒక టీవీ ఇంటర్వ్యూలో ఎమ్మెల్యే మెగా రెడ్డి స్వయంగా మాట్లాడుతూ మునిసి పాలిటీలో జరిగే టియుఎఫ్ ఐడిసి, అమృత్ స్కీం టెండర్లు గత ప్రభుత్వంలోనే జరిగాయని చెబుతున్నారన్నారు. రోడ్ల వెడల్పు విషయంలో తాము గతంలో తహసిల్దార్ కార్యాలయం నుండి రామాలయం వరకు రోడ్లకు అడ్డంగా ఉన్న ఇండ్లను తొలగించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ వాళ్లకు దమ్ముంటే తాసిల్దార్ కార్యాలయం నుండి పాలిటెక్నిక్ కళాశాల వరకు రోడ్డుకు అడ్డంగా ఉన్న ఇండ్లను తొలగించి అభివృద్ధికి ఆజ్యం పోయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్ని నిధులు తెచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని లేదంటే మీరు పార్టీలు మారినంత మాత్రాన జీవోలు మారవని హితవు పలికారు.



## కాటం నారాయణరెడ్డి గుండెపోటుతో ఆకస్మిక మృతి

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాటం నారాయణరెడ్డి గురువారం గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు. సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం బిఆర్ఎస్ లో చేరి తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారు. కాగా గత కొన్నేళ్లుగా మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ హైదరాబాదులో నివాసం ఉంటూ అక్కడే వారానికి మూడుసార్లు డయాలసిస్ చేయించుకునేవాడు. ఇదే క్రమంలో గురువారం నిమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకునేందుకు వెళ్లగా ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉంటూ పలకరించేవాడని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.




## నూతన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 30

ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన ప్రమోద్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దవంగర మండల యువజన కాంగ్రెస్ నాయకులు. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సతీష్, బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ఎ-రుకల సమ్మయ్య,మాజీ ఎంపీటీసీ బానోత్ సోమన్న, వెంకన్న పన్నీరు వేణు, మండల యూత్ అధ్యక్షులు హరికృష్ణ, మండల యూత్ పట్టణ అధ్యక్షులు అనపురం వినోద్, పాలకుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శ్రీరాం సాంబయ్య,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శ్రీనాథ్, ఉప్పరగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముసుకు శోభన్, పవన్ పాల్గొన్నారు

# నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య**

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 30

మొంథా తుపాన్ ప్రభావంతో కురిసిన అకాల వర్షాల కారణంగా మండలవ్యాప్తంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి పత్తి, వరి, మొక్కజొన్న, మిరప వంటి పంటల నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈదురు ఐలయ్య అన్నారు. వర్షాల తాకిడికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వము వెంటనే స్పందించి నష్టపోయిన ప్రతి ఎకరాకు కనీసం రూ.25,000 పరిహారం చెల్లించాలి. రైతాంగం కష్టాలను గుర్తించి తగిన నష్టపరిహారం అందించాలి" అని కోరారు.

తరువాత తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించి పంటల నష్టంపై ప్రభుత్వాన్ని నివేదించాలని అధికారులను కోరారు. వర్షాలతో దెబ్బతిన్న పొలాలను పునరుద్ధరించేందుకు అవసరమైన సాయం చేయాలని, రైతులకు విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య శర్మ, కనుకుంట్ల వెంకన్న, ఆనపురం రవి, విజయ్‌పాల్ రెడ్డి, సల్లండి సుధాకర్, బొమ్మిడి కృష్ణారెడ్డి మరియు ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మరో 2వేలు తగ్గిన పసిడి ధరలు

హైదరాబాద్,అక్టోబర్30(నేటి ఫోకస్ న్యూస్):



బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. దీపావళి సమయంలో రికార్డు స్థాయికి చేరిన పసిడి ధర, ప్రస్తుతం తగ్గుముఖం పడుతోంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాల వల్ల పసిడితో పాటు వెండి ధరలు కూడా తగ్గుతున్నాయి. గత రెండు వారాల్లో పసిడి భారీగా తగ్గింది. ఈ క్రమంలో బంగారం ధర గురువారం కూడా భారీగా పడిపోయింది. దాదాపు రూ.2 వేలు తగ్గింది. అంతర్జాతీయంగా బంగారం ఔన్స్ ధర తగ్గడంతో దేశీయంగా బంగారం ధరలు పతనమవుతున్నాయి. భారత్‌లో నిన్న 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం రూ.1,22,400 ఉంది. ఇవాళ రూ.1,910 మేర తగ్గి రూ.1,20,490 చేరింది. దీంతో పసిడి ప్రియులు కొనుగోలుకు మొగ్గుచూపుతున్నారు.

## మొంథా తుఫాన్‌తో భారీగా నష్టం
### చెరువులుగా మారిన ఊరూవాడలు
### భారీగా పంట నష్టం వాటిల్లినట్లు అంచనా

సిద్దిపేట,అక్టోబర్30(నేటి ఫోకస్ న్యూస్)

మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురిస్తున్నాయి. హుజురాబాద్, శంకరపట్నం, సైదాపూర్ మండలాల్లో వందలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేశవపట్నం వాగు ఉప్పొంగడంతో ఐకేపీ కేంద్రం గోడ కూలి నిల్వ ఉంచిన వరి ధాన్యం కొట్టుకుపోయినట్లు రైతులు తెలిపారు. వాగు ఉప్పొంగడంతో.. సైదాపూర్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. హుజురాబాద్‌లో కూడా చిలుకవాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో.. జూపాక రోడ్డు తెగి పోయింది. భారీ వర్షం కారణంగా రోడ్డుపై ఆరబెట్టిన వడ్లు కూడా కొట్టుకుపోయినట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొంథా తుఫాన్ కారణంగా.. తెలంగాణలోని పలు జిల్లాల్లో కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిశాయి. వర్షాల కారణంగా భారీగా పంట నష్టం వాటిల్లింది. కుండపోత వర్షాలకు వరంగల్ – ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. దీంతో ఆ రూట్‌ని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు. తుఫాన్ ప్రభావంతో వరంగల్, హనుమకొండ తడిసి ముద్దయింది. అలాగే.. సిద్దిపేట జిల్లా చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలల్లో వరి పంటకు అపార నష్టం వాటిల్లింది. చేర్యాల మండలంలో.. భారీగా వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ముస్త్యాల వద్ద రాగికుంట పొంగిపొర్లడంతో చేర్యాల – హుస్నాబాద్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షం కారణంగా.. భారీగా ధాన్యం తడిసినట్లు రైతులు తెలిపారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మద్దూర్‌లో 22 సెం.మీ, దూల్మిట్ట 19 సెం.మీ, చేర్యాల 17సెం.మీ, కొమురవెల్లి 12సెం.మీల వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ మేరకు జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు బయటకు రావొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. అయితే చాలా జిల్లాల్లో వరి ధాన్యం, మొక్క జొన్న పంటలు, చేతి కొచ్చిన పత్తి పంట తడిసి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## కరూర్ ఘటన తరవాత మళ్లీ ప్రజల్లోకి విజయ్
### పార్టీ వ్యవహారాల్లో చురుకుగా పాల్గొంటున్న నేత

చెన్నై,అక్టోబర్30(నేటి ఫోకస్ న్యూస్):

కరూర్ రోడ్‌షోలో 41 మంది దుర్మరణం సంఘటన తర్వాత పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉన్న తమిళగ వెట్రి కళగం నేత విజయ్ మళ్ళీ పార్టీ వ్యవహారాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఇటీవల కరూర్ మృతుల కుటుంబ సభ్యులను మహాబలిపురం రిసార్ట్‌కు రప్పించి వారికి క్షమాపణ చెప్పి, గాయపడిన వారికి తలా రూ.2లక్షలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ సంఘటన తర్వాతే ఆయన ధాన్యం కొనుగోలు వ్యవహారంపై డీఎంకే ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ సుదీర్ఘ ప్రకటన చేశారు.
బుధవారం సాయంత్రం పార్టీ సీనియర్ నేతలతో సమావేశమై 28 మంది సభ్యులతో కొత్త కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మళ్ళీ పార్టీ వ్యవహారాలను చురుకుగా సాగించాలని ఆయన నిర్ణయించారు. ఆ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ అధ్యక్షతన పనయూరులోని పార్టీ కార్యాలయంలో కొత్త కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం పార్టీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నిర్మల్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ పార్టీ నిర్వాహక కమిటీ తొలిసమావేశం సాఫీగా సాగిందని, మళ్ళీ పార్టీ వ్యవహారాలను చురుకుగా కొనసాగించాలని పార్టీ నాయకులంతా సూచించినట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సమావేశంలో చర్చించినట్లు చెప్పారు. కరూర్ దుర్ఘటన పార్టీ వ్యవహారాలను పూర్తిగా స్తంభింపజేసిందని, ఆ శోకం నుండి పూర్తిగా బయటపడి పార్టీ నాయకుడు విజయ్ మళ్ళీ చురుకుగా పార్టీపై దృష్టిసారిస్తున్నారన్నారు.

# మొంథా తుఫాన్ బాధితులను ఆదుకుంటాం

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు అక్టోబర్ 30



మొంథా తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పష్టం చేశారు.పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షాలతో పంటలు, రహదారులు దెబ్బతిన్నగా తొర్రూరు మండలంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పర్యటించారు.
అమ్మాపురం గ్రామ శివారు బొత్తల తండాలో దెబ్బతిన్న రహదారులు, గుర్తురు శివారులో నేల వాలిన వరి,దెబ్బతిన్న పత్తి పంటలను పరిశీలించారు.పంట నష్టంపై రైతులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు.అనంతరం గుర్తురు%-% సోమారంలో ఈదుల వాగు వరద ఉధృతితో రాకపోకలు నిలిచిపోగా అక్కడి పరిస్థితిని ఎమ్మెల్యే పరిశీలించారు.వరద ఉధృతి నేపథ్యంలో నీటి ప్రవాహం తగ్గేవరకు రాకపోకలు లేకుండా చూడాలని సూచించారు.గతంలో నిధులు మంజూరైన నేపథ్యంలో బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజలు ప్రమాదాలను నివారించేందుకు అప్రమత్తంగా ఉండాలని,అవసరం ఉంటే మాత్రమే బయటకు రావాలని విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాన్ ప్రభావంత నియోజకవర్గంలో పలు ప్రాంతాలు నీటమునిగాయని, ప్రజల భద్రతే తమ ప్రథమ కర్తవ్యమన్నారు.అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా రోడ్లు తెగిపోయినా, చెరువులు పొంగినా,ప్రజలు వరదల్లో చిక్కుకున్నా వెంటనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి, అధికారులకు సమాచారం అందించాలన్నారు. వర్షాల ధాటికి దెబ్బతిన్న రహదారులు, చెరువులు ,కుంటలను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వర్షాల తీవ్రత తగ్గే వరకు ఇళ్లలోనే ఉండి సురక్షితంగా ఉండాలని సూచించారు.వర్షాల కారణంగా రైతులు,విద్యార్థులు, వృద్ధులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు,మార్కెట్ యార్డులు, గ్రామీణ రహదారుల వద్ద నీరు నిల్వ కాకుండా చూడాలని,భారీ వర్షాలతో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపడతామన్నారు. తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా తీవ్ర నష్టం వాటిల్లిందని, దీన్ని జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,నాయకులు చాపల బాపురెడ్డి, పెదగాని సోమయ్య, గంజి విజయపాల్ రెడ్డి,చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి,తూనం శ్రావణ్ కుమార్,చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి,విక్రమ్ రెడ్డి,అశోక్ రెడ్డి,ధరావత్ సోమన్న, వెంకట్ రెడ్డి,రవీంద్రాచారి, ప్రసాద్ రెడ్డి, బాలకృష్ణ, జూలూరి జగన్,వెలుగు మహేశ్వరి, రంగయ్య, అజ్మీరా రమేష్ నాయక్, చంటి,బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి నియోజకవర్గంలో చేపట్టనున్న ఉచిత కంటి పరీక్షా శిబిరాలపై ఆసుపత్రి నిర్వాహకులతో చర్చించిన ఝాన్సీ రెడ్డి





నేటి ఫోకస్ న్యూస్ పాలకుర్తి అక్టోబర్ 30:

హైదరాబాద్‌లోని నానకరంగూడలో ఉన్న శంకర్ కంటి ఆసుపత్రిని పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులతో సమావేశమై, పాలకుర్తి నియోజకవర్గంలో చేపట్టనున్న ఉచిత కంటి పరీక్షా శిబిరాలపై చర్చించారు..
ఈ సందర్భంగా మాట్లాడిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ, ముఖ్యంగా పేద మరియు గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి సంబంధిత వైద్య సేవలను అందించడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. ఈ కార్యక్రమం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నేతృత్వంలో, శంకర్ ఐ ఫౌండేషన్ సహకారంతో మరియు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడనుందని వెల్లడించారు. ఈ కంటి పరీక్షా శిబిరాల ద్వారా నియోజకవర్గంలోని పలు మండలాల్లో ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు, కంటి కళ్ళజోడుల పంపిణీ, అవసరమైతే శస్త్రచికిత్సలు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందని ఆమె వివరించారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం మా ఫ్యామిలీ ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తోంది. శంకర్ ఐ ఫౌండేషన్ సహకారంతో చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా వేలాది మంది లబ్ధి పొందుతారని విశ్వసిస్తున్నాను అని తెలిపారు..